రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయం: ఎమ్మెల్యే యెన్నం

సరుకులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ అర్బన్, జూలై 19: రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రెడ్‌క్రాస్ సేవా సభ్యులు ప్రస్తుతం కురుస్తున్న వర్షానికి ఇండ్లు కూలిపోయిన 45వ వార్డు బాధితులకు ఎమ్మెల్యే చేతులమీదగా నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. అత్యవస సమయంలో ప్రతిఒక్కరికీ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో సేవలు అందిస్తామని రెడ్‌క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ తెలిపారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్, జూలై 19: పట్టణంలో రిటైర్డ్ ఉద్యోగి మహ్మద్ ఖాజా అనారోగ్యంతో గురువారం మృతిచెందాడు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మృతుడి ఇంటికెళ్లి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ సత్తార్ బస్వరాజ్‌గౌడ్, మైనార్టీ నాయకులు సాధిక్, అహ్మద్, ఖదీర్, అప్సర్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతికార్యకర్తకూ బీఆర్ఎస్ అండ

● మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి

చిన్న హన్మయ్యతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి

మహ్మదాబాద్, జూలై 19: బీఆర్ఎస్‌లో ప్రతికార్యకర్తకు అండగా ఉంటామని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని గాధిర్యాల్‌లో బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త సందోళ్ల చిన్నహన్మయ్య అనారోగ్య సమస్యలతో ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నాడు. అదే సమయంలో ఆయన తల్లి సందోళ్ల హన్మమ్మ మృతిచెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బాధితుడి ఇంటికి వచ్చి చిన్న హన్మయ్యను పరామర్శించారు. కార్యక్రమంలో గాధిర్యాల్ మాజీ సర్పంచ్ వెంకట్‌రాంరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

రేపు ఆర్యవైశ్య వివాహవేదిక ప్రారంభం

భూత్పూర్, జూలై 19: అమిస్తాపూర్ శివారులోని వాసవీ గార్డెన్స్‌లో ఈనెల 21న ఆర్య వైశ్య వివాహ పరిచయ వేదికను నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య వివాహ వేదిక అధ్యక్షుడు శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం ఉదయం 9గంటలకు పెళ్లికాని యువతీ, యువకులు భారీ సంఖ్యలో హాజరు కావాలని కోరారు. వేదికపై పెళ్లికాని యువతీ, యువకులు పరిచయం చేసుకోవాలని కోరారు. పరిచయ వేదికలో పాల్గొనేందుకు ఆసక్తిగల వారు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. అబ్బాయిలకు రూ.500లు చెల్లించి ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, ఎన్నారైలు కూడా రిజిస్ట్రేషన్ చేసుకొనే అవకాశం ఉన్నట్లు తెలిపారు. వివరాలకు 9440690006, 9440454472, 9440981102, 9885224209 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.236 of 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS, BR. Mahabubnagar ... Disputant
And
P. Narsimha Choudary and others ... Opponents
NOTICE
To
1) P. Narsimha Choudary S/o P. Radha Krishna Murthy, Aged 58 years, Occ: Conductor (Staff No.280850), O/o TSRTC, Mahabubnagar Depote, R/o Lalkota Village, C.C.Kunta Mandal, Mahabubnagar Dist.
2) K. Sridhar S/o K. Venkat Ramulu, Aged: 56 years, Occ: Conductor, (Staff No.280405), O/o TSRTC, Mahabubnagar Depote, R/o H.No.10-113/C/A1, S.S. Gutta, Mahabubnagar town and Dist.,
3) C. Chinna Swamy S/o C. Chandraiah, aged: 55 years, Occ: Conductor, (Staff No.280832), O/o TSRTC, Mahabubnagar Depote, R/o H.No.1-4-48, Rajendranagar, Mahabubnagar town & Dist.
4) B. Srinivasulu S/o B. Venkanna, Aged : 55 years, Occ: Secondary Grade Teacher, Employee ID No.1751538, O/o Conductor, (Staff No.280905), O/o TSRTC, Mahabubnagar Depot, R/o H.No.8-5-10/D, Teachers Colony, Krishna Nagar, Midjil Mandal, Mahabubangar Dist.
5) K.Vijay Kumar S/o K. Bal Ram, Aged : 48 years, Occ: Conductor, (Staff No.151199), O/o TSRTC, Mahabubnagar Depote, R/o H.No.MIG 2-244, H.B. Colony, Mahabubangar town & Dist.,
6) M. Mallikarjun S/o M. M. Sugurappa, Aged : 54 years, Occ: ADC, (Asst. Depote Clerk), O/o TSRTC, Mahabubnagar Depote, R/o H.No.4-100/19/2A, Santhosh Nagar Colony, Yenugonda, Mahabubnagar town & Dist.
7) C. Venkat Ramulu S/o C. Narayana, Aged : 58 years, Occ: Conductor, O/o TSRTC, Mahabubnagar Depote, R/o H.No.1-3-75/26/9, Rajendhra Nagar, Mahabubangar town & Dist.
OPPONENTS
Sub: Claim for Recovery of Claim for Recovery of Rs. 10,09,976-00 (Ten Lakhs Nine thousand Nine hundred and Seventy Six only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on 27-07-2024 at 11-30A.M. for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

ప్రజాసమస్యలపై దృష్టిసారించాలి

● మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి



గండీడ్ తాసీల్దార్ కార్యాలయంలో మాట్లాడుతున్న కలెక్టరు విజయేందిర బోయి

గండీడ్, జూలై 19: అధికారులు నిరంతరం ప్రజాసమస్యలపై దృష్టి పెట్టాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయానికి ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులు, తాసీల్దార్ కార్యాలయంలో పెండింగ్ పనులను నిర్లక్ష్యం చేయకుండా పూర్తి చేయాలని సూచించారు. పీహెచ్‌సీలో పరిశుభ్రత లోపించిందని, దవాఖానలో శుభ్రంగా ఉండేవిధంగా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా వైద్యులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం స్టేట్ బ్యాంకుకు వెళ్లి రైతు రుణమాఫీ వివరాలను తెలుసుకున్నారు. బ్యాంకు వద్దకు వచ్చిన లబ్ధిదారులతో మాట్లాడి రుణమాఫీపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ నాగలక్ష్మి, ఎంపీడీవో దేవన్న తదితరులు పాల్గొన్నారు.

కంచన్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

మహ్మదాబాద్, జూలై 19ః మండలంలోని కంచన్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులతకు వండుతన్న భోజనాన్ని పరిశీలించారు. కేంద్రంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల చే గోడల మీద ఉన్న బొమ్మలను చూపించి వాటి పేర్లను అడిగి తెలుసుకున్నారు. గొడలపై రాసిన అక్షరాలు, బొమ్మలను ధారళంగా చదివి చెప్పడంతో చిన్నారులను అభినందించారు. టీచర్ లేకపోవడంతో ఆయానే పిల్లలకు చదువులు చెప్పడం తోపాటు వంట చేసి పెట్టడంతో ఆయాను అభినందించారు. కార్యక్రమంలో సీఈవో రాఘవేందర్‌రావు, పంచాయతీ కార్యదర్శులు సుభద్ర, రాఘవేందర్‌రెడ్డి, అంగన్‌వాడీ ఆయా, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటికి చేరిన బాలిక

ఊట్కూర్, జూలై19: మండలకేంద్రంలో మొహర్రం వేడుకలకు హాజరై కిడ్నాప్‌కు గురైన బాలికను పోలీసులు 48 గంటల్లో క్షేమంగా ఇంటికి చేర్చారు. మండలంలోని మొగ్దుంపూర్‌కు చెందిన జంజర్ల రామ్మూర్తి, అంజమ్మ దంపతుల ఎనిమిదేళ్ల కుమార్తె (భాను)మండలకేంద్రంలో ఈనెల17న జరిగిన మొహర్రం వేడుకలను చూసేందుకు వచ్చి కిడ్నాప్‌కు గురైంది. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు కిడ్నాప్ ఘటనను ఛాలెంజ్‌గా తీసుకున్న పోలీసులు ఇన్‌చార్జి ఎస్సై నవీద్ ఆధ్వర్యంలో బాలిక కోసం ముమ్మరంగా గాలించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ ఫుటేజీ ఆధారంగా కిడ్నాప్‌కు పాల్పడింది కొన్నాళ్లు కుటుంబానికి దూరంగా ఉంటున్న తల్లి అంజమ్మగా భావించి అదేదిశగా పోలీసులు తమ దర్యాప్తును కొనసాగించారు. బాలిక తల్లి వాడుతున్న సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా శుక్రవారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో ఓ ఇంట్లో బాలికను గుర్తించి క్షేమంగా ఇంటికి తరలించారు. కూతురు కిడ్నాప్‌కు పాల్పడిన తల్లి అంజమ్మ పోలీసులు తనకోసం గాలిస్తున్న విషయాన్ని గ్రహించి అదేరోజు స్వయంగా ఊట్కూర్ పోలీసులకు లొంగిపోయింది. బాలికను క్షేమంగా ఇంటికి చేర్చిన పోలీసుల కృషిని మండల ప్రజలు అభినందించారు.

వెల్కిచర్లలో చిరుత కలకలం

భూత్పూర్, జూలై 19: మండలంలోని వెల్కిచర్లలో చిరుత సంచారం పలువురిని కలవరపెడుతున్నది. మంగళవారం వెల్కిచర్లకు చెందిన జిల్లెల తిరుపతిరెడ్డి పశువుల కొట్టంలో ఓ దూడపై దాడి చేసింది. మళ్లీ గురువారం రాత్రి తెలుగు బాలయ్య పొలం వద్ద కట్టేసిన ఆవుదూడపై దాడి చేసింది. అదేవిధంగా మరో గేదె దూడను చంపి, ఒక దూడను తీవ్రంగా గాయపరిచింది. ఈ విషయం మాజీ ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి స్పందించి పోలీసులు, ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఫారెస్ట్ అధికారులు వచ్చి జాడలను పరిశీలించారు. స్థానిక ఎస్సై చంద్రశేఖర్ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మూడురోజుల వ్యవధిలో రెండు పర్యాయాలు చిరుత రావడంపై గ్రామస్తులతోపాటు పలువురు బాటసారులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఫారెస్ట్ అధికారులు ఈ చిరుతను మా గ్రామం నుంచి తరలించాలని కోరుతున్నారు.

తీలేరులో కొండచిలువ సంచారం

మరికల్, జూలై 19: తీలేరు స్టేజీ దగ్గర గురువారం రాత్రి కొండచిలువ సంచరిస్తుండడాన్ని గ్రామస్తులు గుర్తించారు. స్టేజీ నుంచి గ్రామంలోకి వెళ్తున్నవారికి కొండచిలువ కనబడడంతో వారు భయాందోళనకు గురయ్యారు. గ్రామంలో కొండచిలువ తిరుగుతందని, గ్రామస్తులు రాత్రిపూట జాగ్రత్తగా ఉండాలని, పొలం దగ్గరకు వెళ్లే రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నాగమ్మగడ్డ తండాలో చోరీ

నవాబ్‌పేట, జూలై 19: మండలంలోని చాకలిపల్లి పంచాయతీ మదిర నాగమ్మతండాకు చెందిన సభావట్ రాజు ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడి నగదు, బంగారు, వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. సభావట్ రాజు అతడి కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి ముంబైకి వెళ్లారు. ఈనెల 17వ తేదీన గుర్తు తెలియని దుండగులు ఇంటి తాళం విరగ్గొట్టి ఇంట్లో ఉన్న రూ.45వేల నగదు, 34తులాల వెండి, 8గ్రాముల బంగారు ఆభరణాలు, భూమికి సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకం ఎత్తుకెళ్లారు. ఘటనపై బాధితుడు రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

సామూహిక అక్షరాభ్యాసం

మహ్మదాబాద్, జూలై 19: మండల కేంద్రంలోని బ్రిలియంట్ స్కూల్‌లో శుక్రవారం 100మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా సరస్వతీ దేవీపూజ అనంతరం పురోహితుల వేదమంత్రోచ్ఛారణలతో చిన్నారులచే పలకపపై అక్షరాలు దిద్దించారు. కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ చెన్నారెడ్డి, ప్రిన్సిపాల్ దేవేందర్, శ్రీనివాస్‌రెడ్డి, హన్మంతురెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పాఠశాలల పరిశీలన

జడ్చర్ల, జూలై 19: మండలంలోని కిష్టంపల్లి, చౌటగడ్డ తండా, నాగసాల ప్రాథమిక పాఠశాలలను ఎంఈవో మంజూలాదేవి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులు, ఆవరణలో మౌలిక సదుపాయాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు బోధిస్తున్న గణిత క్లాసును పరిశీలించి పాఠ్యాంశాలపై నైపుణ్యతను పరిశీలించారు. అలాగే చైటగడ్డ తండా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు అన్నం వడ్డించారు.

అంగన్‌వాడీ బాట ర్యాలీ

మహబూబ్‌నగర్ అర్బన్, జూలై 19: అమ్మ మాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని 27వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ కౌన్సిలర్ సంధ్య శ్రీనివాస్‌రెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు, పిల్లల తల్లి దండ్రులు ర్యాలీ నిర్వహించారు. రెండున్నరేండ్లు దాటిన చిన్నారులను అంగన్‌వాడీలో చేర్పించాలని, ఆటాపాటలతో కూడిన విద్యను అందిస్తామన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు అన్నపూర్ణ, లావణ్య, కల్పన పాల్గొన్నారు.

రేపు మెగా వైద్య శిబిరం

నవాబ్‌పేట, జూలై 19: మండలంలోని యన్మన్‌గండ్లలో ఈనెల 21వ తేదీన వివేకానంద విద్యానికేతన్ పూర్వ విద్యార్థులు, విశ్రాంత పూర్వ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నట్లు సంఘం ఇన్‌చార్జి విష్ణు తెలిపారు. యన్మన్‌గండ్ల ప్రభుత్వ దవాఖాన ఆవరణలో శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు.

పీహెచ్‌సీలో అన్ని వసతులు ఉండాలి

● నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్
● కోస్గి మండలంలో విస్తృత పర్యటన

వైద్యులతో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట, జూలై 19: పీహెచ్‌సీలో అన్ని వసతులు ఏర్పాటు చేసుకోవాలని పేట కలెక్టర్ సిక్తా పట్నాయక్ వైద్య సిబ్బందికి సూచించారు. మండలంలోని గుండుమల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగులతో మాట్లాడి. రికార్డులను పరిశీలించారు. మంచాలపై బెడ్‌సీట్లు లేకపోవడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దవాఖానలో అవుట్ పేషెంట్ రికార్డులను పరిశీలించి కాన్పుల సంఖ్య ఎందుకు తగ్గిందని నిలదీశారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. పాముకాటుకు గురైన బాధితులను జిల్లా కేంద్రానికి ఎందుకు పంపించారని, రికార్డులు, మెడికల్ వ్యర్థాల నిర్వహణ సరిగ్గా లేదని వారిపై మండిపడ్డారు. డేటాఎంట్రీ తప్పకుండా చేయాలన్నారు. అనంతరం మండలలోని రైతు రుణమాఫీ పొందిన జాబితాపై మండల వ్యవసాయ అధికారులతో చర్చించి ఎంతమంది రైతులకు రుణమాఫీ డబ్బు జమ అయ్యిందని తెలుసుకున్నారు. వన మహోత్సవంలో భాగంగా దవాఖాన ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం బోగారం జెడ్పీ హెచ్ఎస్‌ను తనిఖీ చేసి 8, 9, 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. గతేడాది 10వ తరగతి ఉత్తీర్ణత 82శాతం ఉందని, ఈసారి వందశాతం సాధించాలన్నారు. అనంతరం కోస్గి ఎంపీడీవో కార్యాలయంలో కొనసాగుతున్న ప్రజాపాలన సేవా కేంద్రాన్ని పరిశీలించారు. ప్రజాపాలన దరఖాస్తులను వెంటనే పూర్తి చేయాలన్నారు. అక్కడే ఉన్న తాసీల్దార్ శ్రీనివాస్‌తో ధరణి దరఖాస్తుల పెండింగ్ గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జయలక్ష్మి, తాసీల్దార్ భాస్కరస్వామి తదితరులు పాల్గొన్నారు.

రోల్ మోడల్‌గా యన్మన్‌గండ్ల అంగన్‌వాడీ కేంద్రం

● అద్భుతంగా పెయింటింగ్, గోడ రాతలు
● జిల్లా వ్యాప్తంగా అమలు చేసేందుకు చర్యలు
● జెడ్పీ సీఈవో రాఘవేందర్‌రావు

బొమ్మలను పరిశీలిస్తున్న జెడ్పీ సీఈవో రాఘవేందర్‌రావు

నవాబ్‌పేట, జూలై 19: మండలంలోని యన్మన్‌గండ్ల 1వ అంగన్‌వాడీ కేంద్రం జిల్లాలోని కేంద్రాలకు రోల్‌మోడల్‌గా నిలువనుందని జెడ్పీ సీఈవో రాఘవేందర్‌రావు పేర్కొన్నారు. మండలంలోని యన్మన్‌గండ్ల 1వ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. ఇటీవల నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ మంజుల గోడలపై అద్భుతమైన పెయింటింగ్ వేయించడమే కాకుండా.. చిన్నారులకు ఆకట్టుకునే విధంగా వివిధ బొమ్మలను వేయించారు. విషయాన్ని తెలుసుకున్న కలెక్టర్ విజయేంద్ర బోయి యన్మన్‌గండ్ల కేంద్రాన్ని పరిశీలించాలని జెడ్పీ సీఈవోను ఆదేశించడంతో.. శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణం, కలరింగ్, గోడలపై రాతల గురించి అంగన్‌వాడీ టీచర్ మంజులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీఈవో మాట్లాడుతూ.. కేంద్రంలోని పెయింటింగ్, బొమ్మలు, అద్భుతంగా ఉన్నాయని, జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇదే మోడల్ అమలు చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. వర్షాకాల సీజన్‌లో పారిశుధ్యంపై దృష్టిసారించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, కార్యదర్శి సుష్మ ఉన్నారు.

ఉపాధ్యాయులు బడివేళలను పాటించాలి

● డీఈవో రవీందర్

మాట్లాడుతున్న డీఈవో రవీందర్

బాలానగర్, జూలై 19: ఉపాధ్యాయులు బడి వేళలను విధిగా పాటించాలని డీఈవో రవీందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని మోతీగణపూర్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణ, తరగతి గదులు, విద్యార్థుల ప్రతిభాపాటవాలను పరిశీలించారు. ఐఎఫ్ఎస్ ప్యానెల్స్ ద్వారా విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడుతూ.. నిర్దిత సమయానికంటే పది నిమిషాలు ముందుగా ఉపాధ్యాయులు పాఠశాలకు చేరుకోవాలని, విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేలా ప్రతి ఉపాధ్యాయుడు కృషిచేయాలన్నారు. పాఠశాల ఆవరణలో కూరగాయలు, ఆకుకూరలు మొక్కలను పెంచాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ సూపరింటెండెంట్ శంభూప్రసాద్, సిబ్బంది అబ్దుల్‌హక్ తదితరులు పాల్గొన్నారు.

పీయూ సమస్యలపై పోస్టర్ విడుదల

పాలమూరు, జూలై 19: పాలమూరు యూనివర్సిటీలో నెలకొన్న వివిధ సమస్యలపై ఏబీవీపీ నాయకులు శుక్రవారం పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్‌గా మార్చాలని, అత్యధికంగా వసూలు చేస్తున్న కోర్సు, పరీక్ష ఫీజులను తగ్గించాలని డిమాండ్ చేశారు. పీయూలో ప్రారంభించిన గర్ల్స్ హాస్టల్‌ను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. వివిధ సమస్యల పరిష్కారానికి ఈనెల 23న భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టున్నట్లు పీయూ ఏబీవీపీ అధ్యక్షుడు కృష్ణ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్జున్, పీయూ సెక్రటరీ శివ, వైస్ ప్రెసిడెంట్ జైపాల్, జాయింట్ సెక్రటరీ నగేశ్, ఖోలో కన్వీనర్ శ్రీను, అకాడమిక్ బ్లాక్ ప్రెసిడెంట్ వేణు, శ్రీను, వేణుగోపాల్, ఆదిత్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోస్టర్లను విడుదల చేస్తున్న ఏబీవీపీ నాయకులు

సబ్ స్టేషన్‌కు స్థల పరిశీలన

మిడ్జిల్, జూలై 19: మండలంలోని బోయిన్‌పల్లికి నూతనంగా మంజూరైన 11/33 విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శుక్రవారం తాసీల్దార్ రాజునాయక్ మండల అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ప్రజల సౌకర్యం కోసం ఎకరా గ్రామకంఠం భూమిని ఎంపిక చేశారు. స్థల పరిశీలన ఎంపిక నివేదికలను ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ అంబిక, పంచాయతీ కార్యదర్శి శ్రీను, గ్రామస్తులు ప్రశాంత్‌రెడ్డి, బంగారు ఉన్నారు.

ఏఎస్సైగా బాధ్యతల కతలప్ప

బాధ్యతలు స్వీకరిస్తున్న ఏఎస్సై కతలప్ప

కృష్ణ, జూలై 19: కృష్ణ మండల ఏఎస్సైగా కతలప్ప శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కృష్ణ పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషిచేస్తామని తెలిపారు. మండల ప్రజలంతా సహకరించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకాలపాలకు పాల్పడేవారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బ్యాంకింగ్ వ్యవహారాల్లో జాగ్రత్తలు పాటించాలి

మాట్లాడుతున్న బ్యాంకు అధికారి రాధికాభారత్

పాలమూరు, జూలై 19: బ్యాంకింగ్ వ్యవహారాలు చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హైదరాబాద్ ఆర్బీఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రాధికాభారత్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం కళాశాల వాణిజ్యశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కుల పరిరక్షణ మండలి సీఆర్పీ సమన్వయంతో ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ అవగాహన శిక్షణ కార్యక్రమం(ఈబాట్) నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పిన్‌కోడ్‌ను తరచుగా మారుస్తూ ఉండాలని, కొత్తగా వచ్చిన లింకులను ఓపెన్ చేయొదని, ఏదైనా వ్యవహారాలకు రసీదును తీసుకోవాలని సూచించారు. అనంతరం సైబర్‌క్రైమ్స్‌తోపాటు బ్యాంకింగ్ రంగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి నాగలక్ష్మి, వాసంతి, విశాల, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పీయూలో వీడ్కోలు సంబురాలు

మాట్లాడుతున్న రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి

పాలమూరు, జూలై 19: పాలమూరు విశ్వవిద్యాలయంలో శుక్రవారం ఎంబీఏ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి ముఖ్యఅతిగా హాజరై మాట్లాడారు. ఎంబీఏ నాలుగో సంవత్సరం విద్యార్థులు పరీక్షలు బాగా రాసి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. పీజీ ప్రిన్సిపాల్ చంద్రకిరణ్ మాట్లాడుతూ.. విద్యార్థులు నైపుణ్యాల సాధనతో కార్పొరేట్ మనుగడ ఉంటుందని, ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంబీఏ ఇన్‌చార్జి నాగసుధ, సీనియర్ అధ్యాపకుడు అర్జున్‌కుమార్, అధ్యాపకులు అరుంధతిరెడ్డి, జావేద్, విద్యార్థులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరుడిని దర్శించుకున్న పేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

స్వామివారి సన్నిధిలో ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి

నారాయణపేట, జూలై 19: బహర్‌పేట్‌లోని తిరుమల గుట్ట వేంకటేశ్వర స్వామిని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో నారాయణపేట నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్, కౌన్సిలర్ దొడ్డి వరలక్ష్మీకార్తీక్, యువ నాయకులు గడ్డం వినోద్, అంజిలయ్య, ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకటప్ప, కటిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

దామరగిద్ద, జూలై 19: మండల కేంద్రంలోని రైతువేదికలో శుక్రవారం ఎమ్మెల్యే పర్ణికారెడ్డి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల నాయకులను పిలిపించి వారితోపాటు చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బాల్‌రెడ్డి, పీఏసీసీఎస్ అధ్యక్షుడు పుట్టి ఈదప్ప, యువజన నాయకులు రంజిత్, వివిధ గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

సామూహిక గోరింటాకు పండుగ

గోరింటాకు చూపుతున్న మహిళలు

నారాయణపేట, జూలై 19: మహిళల సామూహిక గోరింటాకు పండుగ పట్టణంలోని అశోక్‌నగర్‌కాలనీలో శుక్రవారం ఉత్సాహంగా జరుపుకొన్నారు. మహిళలు చేతులకు గోరింటాకు పెట్టుకొని ఆనంద